పాఠశాలలను సందర్శించిన సిఎంఒ

ప్రజాశక్తి - ఐ.పోలవరం

భైరవపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న జడ్‌పి ఉన్నత పాఠశాల, ఎంపిపిఎస్ తీర్థాల మొండి, మెయిన్ స్కూల్, టెంపుల్ వద్ద ఉన్న పాఠశాలలను ఎపి సమగ్ర శిక్షా కమ్యూనిటీ మొబలైజేషన్ అధికారి (సిఎంఒ) బివి.సుబ్రహ్మణ్యం మంగళవారం సందర్శిం చారు. విద్యార్థుల మార్కుల రిజిష్టరులను పరిశీలించారు. విద్యలో వెనుకబడిన విద్యార్థులపై దృష్టి కేంద్రీక రించాలని, విద్యార్థుల డ్రాపౌట్స్ లేకుండా చూడాలని నాల్గు పాఠశాలలు ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయులకు సూచనలు ఇఛ్చారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న సిఎంఒ సుబ్రహ్మణ్యం

విద్యాహక్కు చట్టానికి తూట్లు

- ఉచిత ప్రవేశాలైనా ఫీజు చెల్లించాల్సిందే
- పాఠశాలల యాజమాన్యాల ఒత్తిడి
- ఆందోళనలో తల్లిదండ్రులు

మలికిపురం మండలం మట్టపర్రుకు చెందిన మంద శ్రీను విద్యాహక్కు చట్టంలో ఉచిత ప్రవేశం కింద తన కుమారుని రాజోలు ప్రయివేటు విద్యాసంస్థలో 1వ తరగతిలో చేర్పించారు. ఇప్పటివరకు ఫీజు ఊసెత్తని స్కూల్ యాజమాన్యం మొదటి రెండు టర్మ్‌లతో కలిపి ఫీజు మొత్తం రూ.27వేలు చెల్లించాలని రెండు రోజుల క్రితం నోటీసు ఇవ్వడంతో ఏం చేయాలో పాలుపోవడం లేదంటున్నారు. రాజోలు మండలం శివకోడు గ్రామానికి చెందిన ఉండ్రు శ్రీను తన కుమారుని రాజోలులో ఓ ప్రైవేట్ స్కూల్‌లో సెక్షన్ 12 (1)సి కింద ఈ ఏడాది 1వ తరగతిలో చేర్పించారు. ప్రస్తుతం ప్రభుత్వం నుంచి నిధులు రావడం లేదని ఈ ఏడాది ఫీజు మొత్తం రూ.23 వేలు చెల్లించాలని యాజమాన్యం ఒత్తిడి తీసుకురావడంతో అప్పు చేసి టర్మ్‌ల వారీగా ఫీజు చెల్లిస్తున్నారు

ప్రజాశక్తి-రాజోలు

ప్రయివేటు పాఠశాలల్లో పేద విద్యార్థులకు అందించే ఉచిత విద్య పథకం ఫీజు బకాయిలను గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టింది. ఇది అటు పాఠశాలల యాజమాన్యాలను, ఇటు తల్లిదండ్రులను గందర గోళంలోకి నెట్టింది. ఈ ఏడాది ఈ పథకం అమలుపై నీలి నీడలు అలముకున్నాయి. దీనికి ప్రధాన కారణం 2022-23, 2023-24 విద్యా సంవత్సరాలకు గత ప్రభుత్వం ఉచిత సీట్లు కల్పిం చాలని జిఒలు జారీ చేసింది. ప్రయివేటు అన్‌ఎయిడెడ్ పాఠశాలలో సైతం 25 శాతం ఉచిత సీట్లు కల్పించాలని జిఒలు జారీ చేశారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆర్థిక ప్రయోజనాలూ పొందని పాఠశాలల్లో సీట్లు కేటాయిం చాలనే నిబంధనలు సవాలు చేస్తూ ప్రయివేటు పాఠశాలల సంఘం దాఖలు చేసిన సంయుక్త పిటిషన్లపై హైకోర్టు తీర్పు వెలు వరించింది. విద్యాహక్కు చట్టాన్ని పూర్తిస్థాయిలో పరిగణనలోకి తీసు కుని వ్యవహరించాలని సూచించింది. ఏకపక్షంగా ఉత్తర్వులు జారీ చేయడం తగదని అభిప్రాయపడింది. దీంతో చట్టం నిర్వీర్యంగా మారింది.

జిల్లాలోని 475 పాఠశాలల్లో..

జిల్లాలో 475 ప్రైవేట్ పాఠశాలలకు 1వ తరగతిలోని వాటి సీట్ల సంఖ్యలో 25 శాతం ప్రభుత్వం కల్పించే ఉచిత విద్యకు కేటాయించాల్సి ఉంది. ఈ విధానాన్ని 2022-23 విద్యా సంవత్సరం నుంచి అమల్లోకి తీసుకురాగా తొలి ఏడాది వివిధ ప్రైవేట్ విద్యాసంస్థల్లో 150 మంది విద్యార్థులు చేరారు. గత 2023-24 విద్యా సంవత్సరంలో 1,256 అర్హత కలిగిన ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత విద్య పొందే అవకాశం కల్పించారు. ఈ ఏడాది 2024-25 విద్యా సంవత్సరంలో 1,520 మంది ఉచిత విద్యకు అర్హత సాధించారు.

అమలు కాని 25 శాతం ఉచిత విద్య

విద్యా హక్కు చట్టం 12 (10)సి ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం సీట్లు ఉచితంగా ఇవ్వాలి. దీని ప్రకారం పేద విద్యార్థుల తల్లిదండ్రులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకుని మూడు కిలోమీటర్ల పరిధిలో ఉన్న ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పించే విధంగా అధికారులు చర్యలు చేపట్టారు. ప్రస్తుతం దీని అమలుపై చిత్తశుద్ధి లేకపోవడం విద్యార్థుల తల్లిదండ్రులకు శాపంగా మారింది. ఉచిత విద్య ద్వారా ప్రైవేట్ పాఠశాలల్లో చేరిన విద్యార్థులకు ప్రభుత్వం అర్బన్‌లో రూ.8 వేలు, రూరల్‌లో రూ.6,500 ఇవ్వాలి. మూడేళ్లుగా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యానికి సొమ్ములు చెల్లించలేదు. మరోవైపు ఫీజులు చెల్లించాలంటూ తల్లిదండ్రులపై యాజమాన్యం ఒత్తిడి తేవడంతో వీరు లబోదిబోమంటున్నారు.

పథకాలు రాక.. ఫీజులు కట్టలేక..

ఎంతమంది ఉంటే అందరు పిల్లలకు రూ.15 వేల చొప్పున ఇస్తామంటూ అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఇప్పుడు తల్లికి వందనం ఊసెత్తడం లేదు. సంక్షేమ పథకాల అమలు చేయడం లేదు. తల్లిదండ్రులు చెల్లించకుంటే గతంలో మాదిరి ప్రభుత్వం చెల్లిస్తుందన్న భరోసా కూడా ఇవ్వడం లేదు. సెక్షన్-12(1)సికి వ్యతిరేకంగా ప్రైవేట్ విద్యాసంస్థలు కోర్టును ఆశ్రయించగా పేదలు నష్టపోకుండా కూటమి ప్రభుత్వం చొరవ చూపడం లేదు. దీంతో విద్యాసంస్థలు ఫీజుల కోసం తల్లిదండ్రులపై ఒత్తిడి తెస్తున్నాయి. ఫీజు మొత్తం చెల్లించాలని నోటీసులు ఇస్తున్నాయి. ఇప్పటికే నిర్ణీత ఫీజు చెల్లించిన వారికి మిగిలిన ఫీజు చెల్లించాలని, లేని వారిని మొత్తం ఫీజు చెల్లించాలని చెబుతున్నాయి. ఉచిత విద్య అందుతుందని ఆశతో తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించిన పేదవర్గాల వారు తమ బిడ్డల భవిష్యత్తు కోసం అయినకాడికి అప్పులు చేసి ఫీజులు చెల్లిస్తున్నారు.

రహదారుల నిర్మాణానికి చర్యలు

ప్రజాశక్తి - అమలాపురం

జిల్లా సెంట్రల్ డెల్టాలో రహదారులు, ఏటిగట్లు, వంట కాలువ గట్లు, మురుగు కాలువలు గట్లు ఆధునిక సాంకేతికతను నిర్మించేందుకు చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తెలిపారు. మంగ ళవారం స్థానిక కలెక్టరేట్ నందు వివిధ విభాగాల ఇంజినీర్లతో సమావేశం నిర్వహించి జిల్లాలో రహదారులు కాలువలు ఏటిగట్లు, డ్రయినేజీ గట్లు బలోపేతానికి అవసర మైన సాంకేతికతను గురించి చర్చించారు. రోడ్ల నిర్మాణాలకు ప్రతి పాదించాలని ఇంజినీర్లను ఆదేశించారు. ఏటిగట్లు, కాలువ గట్లు మురుగు కాలువల గట్లపై ఉన్న రోడ్ల బలోపేతానికి ప్రతిపాదన సిద్ధం చేయా లని డ్రెయినేజీ, జల వనరుల ఇంజినీర్లను ఆదేశించారు. అదేవిధం గా జాతీ య గ్రామీణ ఉపాధి హా మీ మెటీరియల్ గ్రాంటు తో నిర్మించే రోడ్లకు ఈ యొక్క జియో టెక్స్టైల్స్ జియో సింథటిక్ సాంకేతి కతను జోడించేలా ప్రతి పాదించాలని ఆదేశించారు. కార్యక్రమంలో డ్వామా పథక సంచాలకులు ఎస్.మధుసూదన్, ఎల్‌డిఎం.కేశవవర్మ, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ పీకే పి.ప్రసాద్ ఆర్‌అండ్ బి ఎస్‌ఇ బి.రాము, డ్రెయినేజీ విభాగం కార్యనిర్వాహక ఇంజినీర్ ఎంవివి.కిషోర్, పంచాయతీరాజ్ డిఇ మన్యం రాంబాబు తదితరులు పాల్గొన్నా రు.

భూ రీ సర్వే పారదర్శకంగా చేయాలి

ప్రజాశక్తి - ఆలమూరు

సమగ్ర భూ రీ సర్వే పారదర్శకంగానూ జరగాలని ఆర్‌డిఒ పి.శ్రీకర్ అధికారులకు ఆదేశించారు. మండల రెవెన్యూ కార్యాలయంలో ఆయన మంగళవారం విఆర్‌ఒలు, సర్వేయర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్పిఐ హౌస్ సైట్స్, ఎపి సేవ, మీసేవ అప్లికేషన్స్, జిఒ 30 రెగ్యులరైజేషన్ గైడ్లైన్స్, ఐవిఆర్ఎస్ ప్రకారం రీ సర్వే విఆర్‌ఒలు, గ్రామ సర్వేలు త్వరితగతిన, ఏటువంటి తప్పులు లేకుండా పూర్తి చేయాలన్నారు. ముఖ్యంగా గ్రౌండ్ ట్రూతింగ్, వ్యాలిడేషన్, ఆన్లైన్ నమోదులు, రైతుల నుంచి పూర్తి వివరాలు సేకరించి, సమగ్రంగా పూర్తి చేయాలన్నారు. జొన్నాడ పైలెట్ ప్రాజెక్టులో భాగంగా జరుగుతున్న రీసర్వేపై సర్వేయర్లను, విఆర్‌ఒలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రీ సర్వేలో తప్పులు నమోదు చేస్తే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో తహశీల్దార్ కెజె.ప్రకాష్‌బాబు, డిప్యూటీ సర్వే ప్రభాకర్రావు, డిప్యూటీ తహశీల్దార్ సుబ్బరాజు, ఆర్‌ఐ రామాయమ్మ, మండల సర్వేయర్ ప్రభావతి, విఆర్‌ఒలు, సర్వేయర్లు పాల్గొన్నారు.

పశు వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉచిత పశు వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకొని అధిక పాల దిగుబడులు పెంపొందించుకోవాలని ఉప్పలగుప్తం ఏరియా పశువుల ఆసుపత్రి సహాయ సంచాలకులు డాక్టర్ బి.నాగేశ్వరరావు సూచిం చారు. వానపల్లి పాలెంలో మంగళ వారం ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు.డాక్టర్ నాగేశ్వరరావు సుమారు 160 పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేసి ఉచితంగా మందుల అందజేశారు. ఈ కార్యక్రమంలో జెవిఒ, డాక్టర్ కెవి.రామారావు, సహాయకులు కె.కిషోరీ, బి.రాజేష్, నిమ్మకాయల కృష్ణ, పాడి రైతులు పాల్గొన్నారు.

వానపల్లిపాలెంలో ఉచిత పశు వైద్య శిబిరం

చిన్నారులకు ప్రత్యేక ఆధార్ క్యాంప్‌లు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

మండలంలోని చిన్నారుల కోసం ప్రత్యేక ఆధార్ క్యాంప్‌లు నిర్వహించనున్నామని, వీటిని వినియోగించుకోవాలని ముమ్మిడివరం మండల అభివృద్ధి అధికారి టి.శ్రీ వెంకటాచార్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఈ నెల 19 నుంచి 22 వరకు, మళ్లీ మార్చి 25 నుంచి 28 వరకు రెండు విడతలుగా గ్రామ సచివాలయాల్లో ఆధార్ క్యాంప్‌లు నిర్వహించనున్నారు. మొదటి విడత 19న అయినాపురం, అనాత వరం సచివాలయం వద్ద, 20న సీహెచ్ గున్నేపల్లి, చినకొత్త లంక సచివాలయం, 21న కొత్తలంక,గేదెలంక సచివాలయం, 22న అన్నంపల్లి, గాడిలంక సచివాలయం వద్ద,ౖరెండో విడత 25న లంక ఆఫ్ ఠానేలంక, పళ్ళ వారి పాలెం సచివాలయం, 26న కర్రివాని రేవు, మర్లపాలెం సచివాలయం, 27న గేదెలంక,ౖడి లంక సచివాలయం మరియు 28న అయినాపురం, అనాతవరం సచివాలయం వద్ద ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రభుత్వం ఆదేశాల మేరకు క్యాంపులు నిర్వహిస్తారన్నారు. ఈ క్యాంప్‌లో ఇప్పటివరకు ఆధార్ నమోదు కానీ చిన్నారుల ఆధార్ నమోదుతో పాటు అప్డేట్ కూడా చేయించుకోవచ్చునని ఆయన తెలిపారు. **మామిడికుదురు:** మండల పరిధిలో ఈనెల 19 నుంచి 28 వరకు ప్రత్యేక ఆధార్ క్యాంప్‌లు ఏర్పాటు చేసినట్లు ఎంపిడిఒ కె.వెంకటేశ్వరరావు తెలిపారు. 19, 20 తేదీల్లో మొగలికుదురు, పాశర్లపూడి లంక, 21, 22 నగరం, లూటుకుర్రు.25, 26 మామిడికుదురు1, ఈదరాడ 27, 28 పాశర్లపూడి వన్, 27 ఆదుర్రు, 28 కొమరాడ గ్రామాలలో శిబిరాలు ఏర్పాటు చేశామన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అందరి సహకారంతోనే మండలాభివృద్ధి

ప్రజాశక్తి - ఆలమూరు

అందరి సహకారంతోనే మండలాభివృద్ధి సాధ్యమని జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.శాంతకుమారి అన్నారు. మండల ప్రత్యేక అధికారిగా నియమించిన నేపథ్యంలో ఆమె తొలిసారి మంగళవారం మండల కేంద్రానికి విచ్చేసి మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా అధికారులంతా ఆమెకు ఘన స్వాగతం పలికారు. అలాగే ఆమె అధికారులను పరిచయం చేసుకుంటూ నిర్వహించిన, నిర్వహించనున్న అభివృద్ధిపై ఆరా తీశారు. అలాగే అధికారులకు పలు సలహాలు సూచ నలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఐ.రాజు, సిడిపిఒ విజయశ్రీ, హౌసింగ్ ఎఇ డి.శ్రీనివాస్, మండల పరిషత్ ఎఒ మెహర్ ప్రకాష్, మండల వ్యవసాయ అధికారి లక్ష్మీ లావణ్య, పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ సాయి కిషోర్, ఎపిఎం ధనరాజు, ఎపిఒ అరుణకుమారి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు నాగలక్ష్మి, అరుంధతి, తదితరులు పాల్గొన్నారు.

శాంత కుమారికి స్వాగతం పలుకుతున్న అధికారులు

స్వయం 'ఉపాధి' కోసం దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి - ఆత్రేయపురం

2024-25 సంవత్సరము సంబంధించి వెనుకబడిన తరగతులకు వాళ్లకు స్వయం ఉపాధి, జనరిక్ ఫార్మసీస్ (బి.ఫార్మశీ/డి.ఫార్మశీ) చదువుకున్న నిరుద్యోగ యువతీ యువకులకు, మేదర/కుమ్మర శాలివాహన వారికి వృత్తి పరముగా బుట్టల అల్లకము/ కుండల తయారీ చేసుకుంటున్న వారికి కార్పొరేషన్ లోన్లు కొరకు ఆన్ లైన్ నందు దరఖాస్తు ఈనెల 22వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని ఎంపిడిఒ బికెఎస్ఎస్.వెంకట రామన్ మంగళవారం తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన తరగుతలు ఈడబ్ల్యూఎస్ వారికి అనగా ఆర్యవైశ్య, రెడ్డి, క్షత్రియ, కమ్మ, బ్రాహ్మణ, ఇబిసి సామజిక వర్గాల వారికి స్వయం ఉపాధి, జనరిక్ ఫార్మశీస్ (బి.ఫార్మశీ/డి.ఫార్మశీ) చదువుకున్న యువతి, యువకులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. పూర్తి వివరాలకు గ్రామ సచివాలయంలో సంప్రదించాలన్నారు.

లక్ష్యాలకు అనుగుణంగా రుణాల కల్పన

ప్రజాశక్తి - అమలాపురం

బ్యాంకు రుణంతో ముడిపడి ఉన్న సంక్షేమ పథకాల లక్ష్యాలకు అనుగుణంగా రుణాల కల్పన జరగాలని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ బ్యాంకర్లను కోరారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లో లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో కలెక్టర్ అధ్యక్షతన నాలుగవ త్రైమాస్యానికి సంబంధించి జిల్లా సంప్ర దింపు లు కమిటీ జిల్లా స్థాయి సమీక్ష కమిటీ సమావేశాలు సంయు క్తంగా నిర్వహించారు. 2024- 25 సంవత్సరానికి జిల్లా వార్షిక ప్రణాళిక ఆమలులో భాగంగా సాధించిన ప్రగతి లక్ష్య సాధన పురోగతిపై సమీక్షించారు. కౌలు రైతులకు పంట రుణాలను తప్పనిసరిగా అందించాల్సిన బాధ్యత బ్యాంకర్లపై ఉందన్నారు. రూ.10 కోట్ల లోపు నిర్మాణ వ్యయంతో నిర్మించే వంతెనలకు బ్యాంకు రుణం అందించేందుకు యోచన చేయాలన్నారు. ఆ యొక్క రుణాన్ని టోల్ రూపంలో వసూల్ చేసి తిరిగి చెల్లిస్తారన్నారు. విదేశాలకు ఉద్యో గరీత్యా వెళ్లే వారికి అన్ని ప్రామాణిక అనుమతులను ఇప్పిస్తారన్నారు. విదేశాలకు వెళ్లే నిరుద్యోగ యువత కు ప్రాథమిక దశలో ఖర్చుల నిమిత్తం కనీసం రూ.3 లేదా రూ.4లక్షలు ఖర్చవుతుందన్నారు. ఈ యొక్క ఖర్చును రుణంగా ఇప్పించేందుకు బ్యాంకులు యోచన చేయాలని ఆయన సూచించారు. విదేశాల్లో స్థిరపడిన అనంతరం రుణాన్ని తిరిగి చెల్లిస్తారన్నారు. ఆర్థిక ప్రగతే లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రాయోజిత పథకాలను సఫలీకృతం చేయడంలో బ్యాంకర్ల పాత్ర కీలకమన్నారు. రుణ ప్రణాళిక కింద నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిస్థాయిలో చేరుకో నేందుకు కృషి చేయాలని కలెక్టర్ బ్యాంకర్లను కోరారు. ఈ ఆర్థిక సంవత్సరం వార్షిక రుణ ప్రణాళిక కింద డిసెంబరు 2024 నాటిక పురోగతిని చూస్తే వ్యవసాయ రంగానికి సంబంధించి 94.53 శాతం లక్ష్యాన్ని సాధించినట్లు ఎంఎస్ఎంఇ నిర్దేశిత లక్ష్యసాధనలో 103.91 శాతం సాధించినట్లు తెలిపారు ప్రాధా న్యతా రంగానికి సంబంధించి నిర్దేశిత లక్ష్యాలలో 97.63 శాతాన్ని సాధించిన ట్లు తెలిపారు. మొత్తం నిర్దేశితే లక్ష్యాలలో 99.69 శాతం రుణ లక్ష్యాలను సాధించినట్లు తెలిపారు. వివిధ పథకాల కింద ప్రతిపా దించిన యూనిట్లకు సభ్యుల అనుమతితో ఆమోదించారు. జిల్లాలో కొబ్బరి ముడిసరుకు ఆధారత పరిశ్రమ స్థాపనకై ఇతోధి కంగా రుణాలు వివిధ పథకాల ద్వారా కల్పించి కోనసీమ ప్రజానీకం జీవనోపాదులను మెరు గుపరిచే దిశగా అధికా రులు బ్యాంకర్లు పూర్తి సమన్వయం వహించాలన్నారు. తీర ప్రాంత ఆవా సాలకు ప్రధాన మంత్రి సూర్యఘర్ పథకం ద్వారా ఒక్కొక్క ఆవాసానికి ఒక్కొక్క సూర్య ఘర్ యూనిట్ యుపిఎస్తో ఏర్పాటు చేసేందుకు నాబార్డ్ ద్వారా ఏర్పాటుకు ప్రతిపాదిం చాలన్నారు. అదేవిధంగా యూనిట్ల ఏర్పాటుకు ఏపీ ట్రాన్స్కో అధికారులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ప్రధాన మంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం, స్టాండప్ ఇండియా, ప్రధానమంత్రి ముద్రా యోజన, పీఎం స్వానిధి, ఎపి టిడ్కో పిఎంఎవై, రుణాల కల్పన ఆర్థిక అక్షరాస్యత పెంపుదల తదితరాలపైనా సమావేశంలో సమీక్షించారు. బ్యాంకింగ్ రంగ సేవల ద్వారా ఆర్థిక చేయూత అన్ని రంగా లకు అందించాలన్నారు. దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం లేకుండా చూడాలని సూచించారు. జిల్లాలోని అన్ని బ్యాంకులకు నిర్దేశించిన పలురకాల రుణ లక్ష్యాలు, సాధిం చిన ప్రగతిని ఆయా బ్యాంకుల ప్రతినిధుల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. అర్హులైన వివిధ కార్పొరే షన్ల లబ్ధిదారులకు చేనేతలకు, మత్స్యకారులకు రుణాలు అందించి ఆర్థికంగా చేయూతనివ్వాలన్నారు. అంతేకాకుండా ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వాలు అమలు చేస్తున్న అన్ని రకాల సంక్షేమ పథకాలపె దృష్టి సారించాలని బ్యాంకు అధికారులకు సూచించారు. ఎంఎస్ఎంఇ రుణాలను కేంద్రం సులభతరం చేసిందని జీవన నాణ్యత పెంచ డానికి దేశ ఆర్థిక అభివృద్ధికి వెన్నె ముకైన ఎంఎస్ఎంఇలు మరిన్ని నెలకొల్పితే ఉపాధి, వ్యాపార అవకాశాలు సృష్టించి ఆర్థిక అభివృద్ధికి చేయూతనిస్తాయన్నారు. చివరిగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అంధుల కొరకు బ్రెయిలీ లిపితో రూ పొందించిన ఆర్థిక అక్షరాస్యత పుస్తకాన్ని ఆవిష్కరించారు. తొలుతగా జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ కేశవ వర్మ డిసిసి, డిఎల్‌ఆర్‌సి సమావేశానికి సంబంధించిన గత సమావేశపు యూనిట్లపై తీసుకున్న చర్యలను అజెండా, వివరాలను తెలియజేశారు. కార్యక్రమంలో ఆర్‌బిఐ మేనేజర్ నవీన్ లీడ్ బ్యాంక్ కన్వీనర్ సాయి మనోహర్, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ పి.కేశవవర్మ, డిఆర్‌డిఎ పీడీ శివశంకర ప్రసాద్, వ్యవసాయ అధికారి బోసు బాబు, ట్రాన్స్‌కో ఎస్‌ఇ ఎస్.రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ మహేష్‌కుమార్

ప్రమాదం అంచున ప్రయాణం

- శిథిలావస్థకు చేరిన కల్వర్టు
- నిర్మించాలని ప్రయాణికుల వినతి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మండల కేంద్రం ఆత్రేయపురం నుంచి లొల్ల వెళ్లే రహదారి లో ఉన్న చిన్న కాలువపై ఉన్న కల్వర్టుకు ఇరువైపులా రైలింగ్ లేకపోవడంతో తరచు వాహనచోదకులు ప్రమాద బారిన పడుతున్నారు. ఈ కల్వర్టు శిథిలావస్థకు చేరడంతో రైలింగ్‌లు కూలిపోయాయి. లొల్ల లాకుల మీదుగా భారీ వాహనాలను నిషేధించడంతో మండలంలోని పులిదిండి, ఆత్రేయపురం ఇసుక రాంపుల్లోని లారీలు ఈ రోడ్డు మీదుగానే వెళుతన్నాయి. ఎదురుగా వచ్చే వాహనాన్ని తప్పించబోయి ఈ కల్వర్టు మీద నుంచి ఇటీవల కాలంలో ఒక వ్యక్తి మోటార్ సైకిల్ తో సహా కాలువలో పడిపోయాడు . కాలువలో నీటి ప్రవాహం లేకపోవడంతో ప్రమాదం తప్పింది. స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. అధికారులకు, ప్రజా ప్రతినిధులకు కల్వర్టుకు రైలింగ్ నిర్మించాలని పలుసార్లు విన్నవించుకున్న పట్టించుకున్న దాఖలాలు లేవు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు కలగజేసుకుని ఈ కల్వర్టుకు రైలింగ్ నిర్మించాలని పలువురు కోరుకుంటున్నారు.

ఆత్రేయపురం నుంచి లొల్ల వెళ్లే రహదారిలో ప్రమాదకరంగా ఉన్న కల్వర్టు

స్వచ్ఛమైన తాగునీరు అందించాలని వినతి

ప్రజాశక్తి - రామచంద్రపురం

పట్టణంలో సరఫరా అవుతున్న తాగునీరు రంగుమారి మురికినీరులా ఉంటుందని, ప్రజలకు స్వచ్ఛమైన మంచినీరు అందించాలని మంగళవారం మున్సిపల్ ఛైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవికి పలువురు వినతిపత్రం అందజేశారు. దీనిపై గత నెల రోజులుగా పత్రికల్లో కథకానల్లో ఛైర్‌పర్మన్‌కు వస్తున్నాయని వివరించారు. రంగు మారిన మంచినీటి తాగేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని నమోనాలు చూపించి దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని సలాది సతీష్ నాయుడు తోపాటు పలువురు కోరారు. అదేవిధంగా 13వ వార్డులో రోడ్డు, డ్రెయినేజీల పరిస్థితి అధ్వంగా ఉందని వాటిని ఆధునికరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం మున్సిపల్ ఉన్నత అధికారులకు కూడా మంచినీటి నమూనాలు చూపించి సమస్యను వీలైనంత తొందరగా పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సలాది సతీష్ నాయుడు తో పాటు కొట్టువాడ హరిబాబు, అప్పాజీ తదితరులు పాల్గొన్నారు.

ఛైర్‌పర్సన్‌శ్రీదేవికి వినతిపత్రం అందిస్తున్న వార్డు ప్రజలు

కార్టూ'నిజం'



పూతరేకుల తయారీలో కల్తీ నెయ్యి

నిర్ధారించిన ఫుడ్ సేఫ్టీ అధికారులు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

ఆత్రేయపురం పేరు వినగానే ముందుగా గుర్తొచ్చేది పూతరేకులు. వీటిని తినాలని ప్రతి ఒక్కరికి నోరు ఊరుతుంది. కానీ ఈ కమ్మని పూతరేకులలో కల్తీ నెయ్యి వాడుతున్నట్లు నిర్ధారణ అయింది. ఈ విషయాన్ని మంగళవారం కాకినాడ ఆహార నియంత్రణ అధికారి శ్రీనివాస్ వెల్లడించారు. పూతరేకుల వ్యాపారులు ఎక్కువ లాభాలు ఆశించాలనే లక్ష్యంతో పూతరేకులలో కల్తీ నెయ్యి వాడి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలలో ఈ విషయం తేటతెల్లమయింది. గత నెల ఫిబ్రవరి 17న ఫుడ్ సేఫ్టీ అధికారుల బృందం ఆత్రేయపురం రేవులోని పూతరేకుల తయారీ షాపులు, డ్రై ఫ్రూట్స్ షాప్‌లో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. 160 కేజీల అనుమానిత కల్తీ నెయ్యిగా గుర్తించి స్వాధీనం చేసుకుని నమూనాలు సేకరించారు. పలు దుకాణాలలో శాంపిల్స్‌ను సేకరించి వాటిని సీల్డ్ కవర్లలో భద్రపరచి తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ నమూనాలను పరీక్షల కేంద్రానికి పంపించారు. ఈ నెయ్యిలో కల్తీ జరిగినట్లు ఫుడ్ సేఫ్టీ అధికారులు గుర్తించారు. ఈ సందర్భంగా ఆహార నియంత్రణ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ పూతరేకులు తయారీలో స్వచ్ఛమైన నెయ్యి వాడాలని, నెయ్యి కవర్లపై తయారీ తేదీ, కంపెనీ పేరు లేకపోయినా పూతరేకులు విక్రయిస్తున్న దుకాణాలపై కేసులు నమోదు చేస్తామనిపేర్కొన్నారు. కల్తీ నెయ్యి అమ్ముతున్న డ్రై ఫ్రూట్స్ షాపుల యజమానులకు నోటీసులు జారీ చేసి వారిపై క్రిమినల్ కేసులు పెడతామన్నారు.

డ్రై ఫ్రూట్స్‌షాపులో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీ (ఫైల్)

బొండు ఇసుక, మట్టి అక్రమ రవాణా

మానేపల్లి లంక గ్రామంలో వేసిన ఇసుక అక్రమ రవాణాకు బాటలు

ప్రజాశక్తి - పి.గన్నవరం

గోదావరి సాక్షిగా సహజ వనరులు కొల్లగొడుతున్నారు. తమ స్వార్థ ప్రయోజనం కోసం పర్యావరణానికి తూట్లు పొడుస్తున్నారు. ఒక పక్క రైతులు నష్టపోతున్నా, కరకట్టలకు ముప్పు పొంచి ఉన్నా, వారికి ఏమాత్రం పట్టదు. ఏటా రూ.కోట్లలో వ్యాపారం చేసుకుంటూ అక్రమార్జనకు పాల్పడుతున్నారు. బొండు ఇసుక, మట్టిని కూడా అమ్మేస్తున్నారు. వారి నిర్వాహం వల్ల గోదావరి ప్రవాహ దిశ మారి వరదల సమయాల్లో ఆర్.ఏనుగుపల్లి వైపు కరకట్టకు ముప్పు పొంచి ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అక్రమ రవాణాకు బాటలు

మానేపల్లి వద్ద గోదావరి నదీ పాయల మధ్యలో ఇసుక, మట్టి, బొండు ఇసుక, అక్రమ రవాణాకు గత వారం రోజుల నుంచి బాటలు ఏర్పాటు చేస్తున్నా సంబంధిత అధికారులు కానీ, ప్రజా ప్రతినిధులు కానీ, పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం నాలుగు ట్రాక్టర్ లతో కొబ్బరి ఆకులు తీసుకువచ్చి రెండు జెసిబిలతో రహదారి పనులు ముమ్మరం చేస్తున్నారు. ఇంత భారీ స్థాయిలో బాటలు ఏర్పాటు చేస్తున్నా పి.గన్నవరం తహశీల్దార్ కానీ, గతంలో షోకాజ్ నోటీసులు తీసుకున్న విఆర్ఒలు కానీ, అటువైపు కన్నెత్తి చూడడం లేదని స్థానిక ప్రజలు, రైతులు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత నెలలో స్వయంగా జెసి, ఆర్‌డిఒ తహశీల్దార్ లు పరిశీలించి, ఈ ప్రాంతం సిఆర్‌జెడ్ పరిధిలో ఉందని,ఈ ప్రాంతాల్లో ఎవరైనా అక్రమ తవ్వకాలు జరిపితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించి నప్పటికీ ఎటువంటి మార్పు రాలేదని స్థానికులు వాపోతున్నారు.

అనుమతులు ఇచ్చే శాఖలు ఏం చేస్తున్నాయి

వాస్తవానికి సొంత భూముల్లో మట్టి తీసుకున్న ఇటుక బట్టీలు ఏర్పాటు చేసుకోవాలన్నా వివిధ శాఖల అనుమతులు కావాలి. ప్రస్తుతం ఏ విధమైన అనుమతులు లేకుండా రాజకీయ పైరవీల తో ఇసుక, మట్టి,బొండు ఇసుక, అక్రమ రవాణా జోరుగా సాగుతు న్నా అధికారులు ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నారు. ఈనెల 17న అక్రమ రవాణాకు అక్రమ బాటలు విషయమై ఒక వ్యక్తి నేరుగా జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై సంబంధిత అధికారులు పట్టించుకోకపోతే లోకాయుక్త ను ఆశ్రయించవలసి ఉంటుందనిని పలువురు తెలుపుతున్నారు.

తహశీల్దార్ వివరణ

మానేపల్లి ఇసుక అక్రమ రవాణా విషయమై పి.గన్నవరం తహశీల్దార్‌ను వివరణ కోరగా మైనింగ్ అధికారులు అనుమతి ఇచ్చారని అంటున్నారు. నాకు ఇంకా ఏవిధమైన ఆదేశాలు పంపలేదు.

నేరాలు ఘోరాలు

చోరీ సొత్తు స్వాధీనం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

స్థానిక మెయిన్ రోడ్‌లో గత నెల 9వ తేదీన జరిగిన జ్యువెలర్స్ షాప్ చోరీ కేసులో ఇద్దరిని అరెస్టు చేసి వారి నుంచి చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఈ కేసు వివరాలను ఎస్‌పి జి.బిందుమాధవ్ వెల్లడించారు. మెయిన్ రోడ్‌లో గల సిద్ధనాథ్ జ్యువెలర్స్‌లో సినీ పక్కిలో షాపు వెనుక భాగం రంధ్రం చేసి వెండి, బంగారు వస్తువులు చోరీకి గురయ్యాయి. ఈ నేపథ్యంలో నిందితులు అన్నమయ్య జిల్లాకు చెందిన కరణం కుమార్, కడప జిల్లాకు చెందిన కుమ్మల వెంకటసుబ్బయ్యలను పోలీసులు సాంకేతికత వినియోగించి అరెస్టు చేసినట్లు తెలిపారు. వారి నుంచి 32.9 గ్రాముల బంగారం, 11.5 కిలోల వెండి, పల్సర్ మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కేసు చేదించడంలో ముఖ్య పాత్ర పోషించిన డిఎస్‌పి శ్రీహరిరాజు, ప్రత్తిపాడు సిఐ బి.సూర్యఅప్పారావు, ఎస్ఐ రామలింగేశ్వరరావులను ఎస్‌పి అభినందించారు.

ప్రమాదంలో యువకునికి గాయాలు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

బైకుపై వెళుతూ ఆగి ఉన్న లారీని ఢీకొని యువకుడు తీవ్రంగా గాయపడ్డారు. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల మేరకు నగర పంచాయతీ పల్లిపాలెం నక్కా వారి పేటకు చెందిన పెయ్యిల అరుణ్‌కుమార్ సోమవారం రాత్రి అమలాపురం నుంచి ముమ్మిడివరం వైపు వస్తూ జాతీయ రహదారి 216 పై వే బ్రిడ్జి సమీపంలో ఆగి ఉన్న లారీని ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ అరుణ్ కుమార్ ను అమలాపురం కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఎస్ఐ డి.జ్వాలాసాగర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కోడి పందేలపై పోలీసుల దాడి

ప్రజాశక్తి - గోకవరం

ఇటికాయలపల్లి గ్రామ శివారులో కోడిపందేలపై గోకవరం ఎస్ఐ విఎన్ వి.పవన్ కుమార్ ఆధ్వర్యంలో దాడి చేసి ఆరుగురిని అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.7,200 నగదు, రెండు పందెం కోళ్ళు, రెండు కోడి కత్తులను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పురుగు మందు తాగిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

పురుగులు మందు తాగిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రిలో చోటుచేసుకుంది. పోలీసులు వివరాలు ప్రకారం మండలంలోని ర్యాలి గ్రామానికి చెందిన అవిడి గణపతి (45) ఇటీవల కాలంలో మద్యానికి బానిసై తరచూ ఇంటికి తాగి వచ్చేవాడు. పది రోజుల క్రితం ఫిట్స్ వచ్చి అనారోగ్యానికి గురయ్యాడు. ఈ నేపథ్యంలో మన స్థాపన గురైన గణపతి ఈనెల 16న ఇంటి వెనక వైపు ఉన్న తోటలోకి వెళ్లి పురుగుల మందు తాగాడు. దీంతో వెంటనే అతనిని కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా సోమవారం రాత్రి పరిస్థితి విషమించడంతో మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎస్.రాము మంగళవారం తెలిపారు.

తండ్రి ఆచూకీ కోసం గాలింపు

ప్రజాశక్తి - రామచంద్రపురం

నెలపర్తిపాడు పంట కాలవలో చిన్నారులను తోసివేసిన సంఘటనలో తండ్రి కోసం పోలీసులు మంగళవారం విస్తతంగా గాలింపులు చేపట్టారు. పిల్లలను కాలువలకు తోసివేసిన వెంటనే తండ్రి రాజు తన స్కూటీతో పరారైనట్లు పోలీసులు భావిస్తున్నారు. రాజు ఆత్మహత్యకు పాల్పడ్డాడా? లేదా పరారయ్యాడా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ మేరకు రామచంద్రపురం, కె.గంగవరం మండలాలతో పాటు యానాం వరకు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ సంఘటనలో మృతి చెందిన చిన్నారి కారుణ్యకు మంగళవారం పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు.

గృహహింస, వేధింపులపై కేసు

ప్రజాశక్తి - సీతానగరం

అదనపు కట్నం కోసం గృహహింస, వేధింపులకు గురి చేయడంపై బాధితురాలు సత్తి మణిమాల మంగళవారం సీతానగరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కూనవరం గ్రామానికి చెందిన మణిమాలకు కాకినాడ జిల్లా గండేపల్లి మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన సత్తి సోమశేఖర్‌తో 12 ఏళ్ల క్రితం వివాహం అయ్యింది. కొంతకాలం కాపురం సజావుగానే సాగింది. భర్త సోమశేఖర్‌తో పాటు అత్త అనంతలక్ష్మి, మావయ్య కృష్ణమూర్తి అదనపు కట్నం తీసుకురావాలంటూ వేధింపులకు పాల్పడ్డారు. దీంతో ఆమె స్వగ్రామం కూనవరంలో తల్లిదండ్రుల వద్ద ఆశ్రయం పొందుతోంది. భర్తతో కాపురం చేయాలని భావించి సర్దుబాటు చేసుకున్నట్లు ఫిర్యాదులో పేర్కొంది. కాపురం చేయాలంటే అదనపు కట్నం తీసుకురావాలని అత్తమామల ప్రోద్బలంతో భర్త సోమశేఖర్ వేధింపులు పాల్పడుతున్నట్లు బాధితురాలు ఫిర్యాదు చేసింది. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ డి.రామ్ కుమార్ తెలిపారు.

మద్యం అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి - నల్లజర్ల

పోతవరంలో అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తిని అరెస్టు చేసినట్టు దేవరపల్లి ప్రోహిబిషన్, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ బి.శ్రీనివాసరావు తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి మృత్యువాత

ప్రజాశక్తి - తాళ్లపూడి

మండలంలోని మలకపల్లి, పెద్దేవం గ్రామాల మధ్య గల రావూరుపాడు బస్ స్టాప్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్టు ఎస్ఐ టి.రామకృష్ణ తెలిపారు. కొన్ని రోజులుగా బస్ షెల్టర్‌లో ఉంటూ చుట్టుపక్కల వారు పెట్టింది తింటున్నట్టు తెలిపారు. సుమారు 40 నుంచి45 ఏళ్ల మధ్య వయసు గల ఈ వ్యక్తి మంగళవారం మృతి చెందాడని తెలిపారు.

చెట్టును బైకు ఢీకొని వ్యక్తి మరణం

ప్రజాశక్తి - రామచంద్రపురం

రామచంద్రపురం వెళ్లే మెయిన్ రోడ్డులో మోటార్‌సైకిల్‌పై వస్తూ సోమవారం రాత్రి చెట్టును ఢీ కొట్టిన యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు వెంటూరు గ్రామానికి చెందిన యర్రగంటి శ్రీదత్తు(35)గా పోలీసులు గుర్తించారు. ద్రాక్షారామ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వీరబ్రహ్మాన్ని సత్కరిస్తున్న నేతలు, అధికారులు, ఉపాధ్యాయులు

వీరబ్రహ్మాంకు ఘన సన్మానం

ప్రజాశక్తి - ఆలమూరు

రాష్ట్ర బిసి, ఒబిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన ఉపాధ్యాయుడు గుత్తుల వీరబ్రహ్మాంకు మరిన్ని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని పలువురు అన్నారు. స్థానిక మండల బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షులు బొంతు లోకేష్ అధ్యక్షతన మండలంలోని కొత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం సత్కార సభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మండలంలోని ఉద్యోగులందరికీ అండగా ఉంటూ, వారికి ఏ సమస్య వచ్చినా పరిష్కారం దిశగా వీరబ్రహ్మం కృషి చేస్తారన్నారు. బిసి ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో వీరబ్రహ్మం చూపిన ప్రత్యేక శ్రద్ధ అభినందనీయమన్నారు. అనంతరం ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం నాయకులు వీరబ్రహ్మంను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒలు బి.అప్పాజీ, ఎన్.రామచంద్రరావు, పి.సుబ్బరాజు, నర్సాపురం డివైఇఒ డి.మురళి సత్యనారాయణ, ఎలక్ట్రికల్ ఎఇ దుర్గాప్రసాద్, పెదపళ్ళ పిహెచ్‌సి డాక్టర్ సాయి కిషోర్, మండల ఎలక్ట్రికల్, రెవెన్యూ, పంచాయతీరాజ్, మెడికల్ కోపరేటివ్ సొసైటీ, యుటిఎఫ్, ఎస్‌టియు, పిఆర్టియు నాయకులు, ఉపాధ్యాయులు, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఆలమూరు, కపిలేశ్వరపురం, మండపేట, రావులపాలెం బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న జెఎసి నాయకులు

వర్గీకరణకు రాష్ట్ర కేబినేట్ ఆమోదంపై నిరసన

ప్రజాశక్తి - రాజోలు

ఎస్‌సి వర్గీకరణకు రాష్ట్ర కేబినేట్ ఆమోదం తెలపడంపై రాజోలు మండల మాలల న్యాయపోరాట సమితి జెఎసి సభ్యులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజోలు తహశీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం క్యాబినేట్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ జేఏసీ సభ్యులు పెద్దఎత్తున నినాదాలు చేశారు. జెఎసి సభ్యులు మాట్లాడుతూ ఎస్‌సి వర్గీకరణ ద్వారా మాలలకు తీవ్ర అన్యాయం చేసే కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడనాడాలన్నారు అనంతరం పలు డిమాండ్లతో కూడిన మెమొరాండంను తహశీల్దార్ కార్యాలయంలో అందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జెఎసిల ముఖ్య సలహాదారు బత్తుల మురళీకృష్ణ, మండల జెఎసి అధ్యక్షులు మట్టా సురేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి లిఖితపూడి బుజ్జి, ఉపాధ్యక్షులు మందపాటి మధు, జిల్లెళ్ళ వినోద్ బాబు, చిలకపాటి శ్రీధర్, విప్పర్తి సాయిబాబు, గొల్లమందల నాగేంద్ర కుమార్, గోగి రవింద్ర, బొడ్డపల్లి పుల్లయ్య, చింతా శ్రీనివాస్, మెడబల శ్యాం శేఖర్, నీతిపూడి సత్యనారాయణ, రాపాక నరసింహం, రాపాక విరాట్ తదితరులు పాల్గొన్నారు.

తులసమ్మ జ్ఞాపకార్థం వికలాంగులకు ఏర్పాటుచేసిన అన్నదానం

వికలాంగులకు అన్నదానం

ప్రజాశక్తి- మామిడికుదురు

పెదపట్నంలంకకు చెందిన ఏడిద తులసమ్మ రెండవ వర్ధంతి సందర్భంగా మంగళవారం వికలాంగులకు అన్నదానం చేశారు తులసమ్మ జ్ఞాపకార్థం వారి మనుమలు సత్యనారాయణ, రవి కిరణ్, కనకారావు, సత్యనారాయణ, లోకేష్ కుమార్ మనమరాండ్రు లు లక్ష్మీ తులసి, హరిత, హిమ తులసి లు రాజోలు వివేకానంద మనోవికాసకేంద్రం లోని వికలాంగులకుఉదయం అల్పాహారం ఏర్పాటు చేశారు. అనంతరరం మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారని వికాస కేంద్రం మేనేజ్మెంట్ తెలిపింది.

రహదారిపై కూలిన భారీ వక్షం

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

అమలాపురం-చల్లపల్లి ప్రధాన ఆర్‌అండ్‌బి రహదారిపై మంగళవారం గోపవరం వద్ద భారీ వృక్షం నేల కూలింది. నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారిపై భారీ వృక్షం పడే సమయంలో ఎవరూ లేరు. రహదారిపై భారీ వృక్షం రహదారిపై అడ్డంగా పడడంతో ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది. దీంతో గ్రామానికి చెందిన జనసేన నాయకుడు సాకా రాంబాబు చొరవ చూపి ట్రాక్టర్ రప్పించి రహదారిపై అడ్డంగా పడ్డ భారీ వృక్షాన్ని తొలగించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. రాంబాబు పలువురు అభినందించారు.

ఉచిత కరెంటు ప్రకటనపై హర్షం

ప్రజాశక్తి - కొత్తపేట

తాము అధికారంలోకి వస్తే చేనేత కార్మికులకు 200 యూనిట్లు వరకు ఉచిత కరెంటు ఇస్తామని కూటమి ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చిందని టిడిపి మండల శాఖ అధ్యక్షుడు కంఠం శెట్టి శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటలో పేర్కొన్నారు. చేనేత కళాకారులకు ఉచితంగా 200 యూనిట్లు హ్యాండ్లూమ్ ఉన్నవారికి 500 యూనిట్లు ఇస్తున్నట్లు సిఎం చంద్రబాబు ప్రకటించడం పట్ల శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలల్లోనే చేనేతల వాగ్దానాన్ని నెరవేర్చిందన్నారు మిగిలిన వాగ్దానాలు కూడా దశలవారీగా నెరవేరుస్తామని తెలిపారు.

23న మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 23వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ డి.శ్రీలలిత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 11 గంటలకు ప్రారంభం అయ్యే ఈ సమావేశానికి ఎంపిపి పెంకే సత్యవతి అధ్యక్షత వహిస్తారన్నారు. సమావేశంలో ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప ముఖ్యఅతిథిగా పాల్గొంటారని, ఎంపిటిసిలు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు సకాలంలో హాజరుకావాలన్నారు.

21, 22 తేదీల్లో జాతీయ సెమినార్

ప్రజాశక్తి - కాకినాడ

ఈ నెల 21, 22 తేదీల్లో ఐడియల్ కళాశాల విద్యుత్ నగర్ క్యాంపస్‌లో జాతీయ స్థాయి సెమినార్‌ను నిర్వహిస్తున్నట్లు అకడమిక్ డైరెక్టర్ ఎం.రంజిత్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సెమినార్‌లో రాష్ట్ర మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజస్ అభివృద్ధి సంస్థ ఛైర్మన్ టి. శివశంకరరావు, ఎం ఎల్ఎలు వనమాడి వెంకటేశ్వరరావు, పంతం వెంకటేశ్వరరావు, విద్యావేత్తలు ప్రొఫెసర్ ఆర్.సుదర్శన రావు, ప్రొఫెసర్ హిమాచలం దాసరాజు, ఎం.ఖలీబు, ప్రొఫెసర్ ఎం.ప్రసాదరావు పాల్గొంటారని తెలిపారు. దేశ ఆర్థికవృద్ధిలో యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిం చాలనే ఆలోచనతో ఈ సెమినార్ నిర్వహిస్తున్నామని కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ పి.చిరంజీవినీ కుమారి తెలిపారు.

మానవహారంగా ఏ ర్పడిన వివేకానంద స్కూల్ విద్యార్థులు

సునీతా విలియమ్స్ రాకపై మానహారం

ప్రజాశక్తి - రాజోలు

తొమ్మిది నెలల అనంతరం భారత సంతతికి చెందిన నాసా వ్యోమగామి సునీతా విలియమ్స్ అంతరిక్షం నుంచి భూమికి తిరిగి వస్తున్న నేపథ్యంలో మలికిపురం మండలం విశ్వేశ్వరాయపురంలోని వివేకానంద విద్యార్థులు మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ పివివి.వరప్రసాద్ మాట్లాడుతూ ఐఎస్ఎస్‌లో 9 నెలల పాటు గడపాల్సి వచ్చినా సునీత ఎక్కడా డీలా పడలేదని, మొక్కవోని ఆత్మస్థైర్యం ప్రదర్శించారనిప్రశంసించారు. ఒకొక్కసారి పరిస్థితులు మనకు అనుకూలంగా లేకపోయినా ఆత్మస్థైర్యంతో ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఈ విషయంలో సునీత విలియమ్స్ బృందం యావత్ ప్రపంచానికి స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. సునీత యు ఆర్ గ్రేట్ అంటూ నినాదాలు చేశారు.

ప్రకృతి వ్యవసాయం ఎంతో మేలు

ప్రజాశక్తి - గండేపల్లి

ప్రకృతి వ్యవసాయం ఎంతో మేలు చేస్తుందని ఎంపిడిఒ నాతి బుజ్జి అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో రసాయనాలు లేకుండా పెంచిన ఆకుకూరలను మురారి గ్రామంలో ఉన్న 4 అంగనవాడీ కేంద్రాలకు ఎంపిడిఒ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ అంగనవాడీ కేంద్రం వద్ద అవకాశం ఉన్నంతవరకు పోషణ వాటికలు అభివృద్ధి చేసి, ఆకుకూరలు, కూరగాయలు పెంచడానికి కృషి చేయాలని అంగనవాడీ కార్యకర్తలకు ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఒ చంద్రరావు, కార్యాలయ సిబ్బంది, అంగనవాడీ సిబ్బంది పాల్గొన్నారు

BEFORE THE EAST GODAVARI DISTRICT CONSUMER DISPUTES REDRESSAL COMMISSION : AT KAKINADA.
CC.No. 86 of 2024
Between:
Pothula Hari Prakash ...Complainant
and
1) **Reliance Retail Limited,**
Rept., by Authorized Signatory, Kakinada.
2) **Reliance Retail Limited**,
Rept., by Authorized Signatory, Kakinada.
...Opposite Parties
To:
Notice to 1st Opposite Party/1st Respondent:
1) **Reliance Retail Limited,** Rep.,by Authorized Signatory, C-51, Plot No.9, IDA Park, APIIC, Road No. 8 , Vakalapudi, Thammavaram Village, Kakinada, Kakinada District, A.P.,
పై నెంబరు పిటిషను/ కంప్లయింటులో 1వ రెస్పాండెంట్ అయిన మీపై తూర్పు గోదావరి జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్, కాకినాడ యందు సి.సి.నెం. 86 ఆఫ్ 2024 గా పిటిషనర్ / కంప్లయింటు గారు వేసియున్నారు. సి.సి.లో మీకు తూర్పు గోదావరి జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్, కాకినాడ వారు మీకు నోటీసులు పంపియున్నారు. అయినను 1వ రెస్పాండెంట్ / అపోజిట్ పార్టీ వారు ఎన్ని సార్లు నోటీసులు పంపించిననూ పుచ్చు కొనకుండా కాలయాపన చేయుచున్నారు. కావున సదరు 1వ రెస్పాండెంట్ /అపోజిట్ పార్టీ అయిన మీరు **ది. 04-04-2025వ తేదీన ఉదయం గం. 10.30 ని॥లకు** పైన ఉదహరించిన శ్రీ తూర్పు గోదావరి జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్, కాకినాడ వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గానీ హాజరు అయ్యి మీకు ఎటువంటి ఆక్షేపణలు ఉన్న శ్రీ తూర్పు గోదావరి జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్, కాకినాడ వారికి తెలియపరుచు కొనవలెను, లేని యెడల శ్రీ తూర్పు గోదావరి జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్, కాకినాడ వారు మీ పరోక్షమునందు విచారించి తీర్మానము చేయుదురు అని యిందుమూలముగా తెలియజేయడమైనది.
పలివెల వెంకటేశ్వరరావు, అడ్వకేట్
#1-12-5, మిలటరీ రోడ్, భానుగుడి జంక్షన్ దగ్గర, కాకినాడ. సెల్: 98488 48152

CHANGE OF NAME
I, **MUDUNURI SIVARAMARJU, (New Name), S/o PAKIR RAJU,** Male, Age 38 Years, R/o D.No.3-90, Pendyala Village, Nidadavole Mandal, E.G.Dist., A.P., Do hereby inform to the public that my name **MOODUNURI SIVARAMARAJU (Old Name)** has been changed to **MUDUNURI SIVARAMARAJU (New Name)** for all transactions.

'యువశక్తి' సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి - రాజోలు

సాయం అందజేస్తున్న సభ్యులు

ఉభయారాష్ట్రాల్లో ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ఆర్థిక సాయం చేసి ఆదుకునే గల్ఫ్ శెట్టిబలిజ యువశక్తి సేవ సంస్థ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని గోదావరి డెల్టా ఛైర్మెన్ గుబ్బల శ్రీనివాస్ అన్నారు.మలికిపురం మండలం ఇరుసు మండ గ్రామానికి చెందిన పాటి శివకృష్ణ మతిస్థిమితం లేకపోవడంతోపాటు కొంతకాలంగా అనారోగ్యంగా ఉంటున్నాడు. దీంతో అతనికి వైద్యం నిమిత్తం శెట్టిబలిజ యువశక్తి సేవ సంస్థ సమకూర్చిన రూ.60 వేల సాయాన్ని అందజేశారు. మతి స్థిమ్మితం లేని శివకృష్ణ ఉండటానికి సొంత ఇల్లుకూడా లేని ఆ తల్లీకొడుకులు అనారోగ్యంతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని ఆ సంస్థ సభ్యులు కట్టా నాగ మల్లేశ్వరరావు తెలిపారు. ఈ విషయాన్ని గల్ఫ్ శెట్టిబలిజ యువశక్తి సేవాసంస్థకి తెలియజేయడంతో గ్రూప్ సభ్యులు విరాళాలు సేకరించి ఆర్థిక సహాయం అందజేమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్‌సి కాకి లక్ష్మణ్, సంస్థ అకౌంటెంట్ గుబ్బల శ్రీనివాస్, సభ్యులు దొంగ మహేష్, డాక్టర్ కుడుపూడి రాం బాబు, బైరిశెట్టి వెంకటరమణ, పాటి బాబురావు, స్థానిక సంఘ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - తాళ్ళరేవు

రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని సిపిఎం మండల కన్వీనర్ టేకుమూడి ఈశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రిటైర్డ్ ఉద్యోగులకు రావలసిన డిఆర్ బకాయిలు, గత పిఆర్‌సిలో తగ్గించిన ఎడిసన్ క్వాంటం ఆఫ్ ది పెన్షన్ పూర్వ పద్ధతిలో పునరుద్ధరణ చేసి ఇప్పించాలన్నారు. ఇహెచ్ఎస్ కార్డుపై నగదు రహిత వైద్యం పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా విశ్రాంత ఉద్యోగుల సంఘాలు అధికారులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. ఉద్యోగ సమయంలో ప్రభుత్వానికి ప్రజలకు అనేక సేవలు అందించిన విశ్రాంతి ఉద్యోగులకు రావలసిన అన్ని బకాయిలను చెల్లించవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని, వారి న్యాయమైన డిమాండ్స్‌ని వెంటనే పరిష్కరించాలన్నారు.

మురుగు కాలువలో మృతదేహం లభ్యం

ప్రజాశక్తి - రామచంద్రపురం

ద్రాక్షారామ నుంచి అన్నయ్య పేట మీదుగా వెళ్లే మురుగు కాలువలో మృత దేహాన్ని పోలీసులు గుర్తించారు.. మృతుడు శుక్రవారపుపేటకు చెందిన గట్టి సతీష్ (42)గా పోలీసులు గుర్తించారు. క్రేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లక్ష్మణ్ తెలిపారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామచంద్రపురం ఆసుపత్రికి తరలించారు.

20న ఉచిత నేత్ర వైద్య శిబిరం

ప్రజాశక్తి - సామర్లకోట

స్థానిక భాస్కర్ నగర్‌లోని ఇమ్మానుయేల్ చర్చిలో ఈ నెల 20న ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు బ్లెస్సింగ్ ఫౌండేషన్ ఫౌండర్ ఛైర్మన్ డాక్టర్ టి బ్లెస్సింగ్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. పిఠాపురం సిఎంసి సౌజన్యంతో 20వ తేదీ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరిగే శిబిరంలో నేత్ర వైద్యులు డాక్టర్ అమృతలాల్ బృందం కంటి పరీక్షలు నిర్వహిస్తుందన్నారు.

గ్రామపంచాయతీ కార్యాలయం, మోర్త
ఉండ్రాజవరం మండలం, తూర్పుగోదావరి జిల్లా
టెండరు ప్రకటన
ఆర్.ఒ.సి. నెం.09/2025 తేది.13-03-2025
తూర్పుగోదావరి జిల్లా, ఉండ్రాజవరం మండలం, మోర్త గ్రామపంచాయతీ నందు ది, 01-04-2025 నుండి ది. 31-03-2026వ తేదీ వరకు అనగా 1 సంవత్సర కాలము వరకు పనిచేయుటకు టెండర్లు స్వీకరించబడును. ది. 18-03-2025వ తేదీ ఉదయం 11.00 గం॥ల నుండి టెండర్లు స్వీకరించబడి అదేరోజు సాయంత్రం గం॥ 4.00 లోపు తెరువబడును. కావున ఈక్రింది పోస్టులకు టెండర్లు దాఖలు పరచుకోవలసిందిగా కోరడమైనది. షరతులు మరియు నియమ నిబంధనలు మోర్త గ్రామపంచాయతీ కార్యాలయము నందు కార్యాలయపు పనివేళల యందు తెలుసుకొనవలెను.

వ.నెం.	పని పేరు	వ్యక్తుల సంఖ్య	పని కాలము	ధరావత్తు
1	పారిశుద్ధ్య నిర్వహణ పోస్టులు	8	2025-2026	50
2	ఆఫీసు అటెండరు	1	2025-2026	50
3	పంపు ఆపరేటరు	2	2025-2026	50
4	ఎలక్ట్రీషియన్	1	2025-2026	50
5	పి.హెచ్. సామానులు	--	2025-2026	100
6	వాటరు వర్కు సామానులు	--	2025-2026	100
7	ఎలక్ట్రికల్ గూడ్సు	--	2025-2026	100
8	స్టేషనరీ	--	2025-2026	100

సం/- **పంచాయతి కార్యదర్శి**
గ్రామపంచాయతీ, మోర్త, ఉండ్రాజవరం మండలం, తూర్పుగోదావరి జిల్లా

గ్రామపంచాయతీ కార్యాలయం, యర్రవరం
ఏలేశ్వరం మండలం, కాకినాడ జిల్లా
ఆర్.ఓ.సి. నెం. 19/2023 తేది: 10-03-2025
టెండరు ప్రకటన
ఏలేశ్వరం మండలం, యర్రవరం గ్రామపంచాయతీ పి.ఆర్. నెం. 31, తేదీ. 08-12-2025 అనుసరించి పారిశుద్ధ్యము, త్రాగునీరు సేవలకు గాను ఈ క్రింది షరతులకు లోబడి కాంట్రాక్టు పద్ధతిన చేయుటకు సీల్డు టెండర్లు కోరడమైనది. లోకల్ టెండరు పరిశీలించి తక్కువ కోట్ చేసిన టెండరుదార్లుకు ది. 26-3-2025వ తేదీ సాయంత్రం 5.00 గం॥లకు గౌరవ సర్పంచ్ హాజరైన టెండరుదారుని సమక్షములో టెండరు తెరువబడును. పూర్తి వివరములు ఆఫీసు పనిచేయు వేళల్లో తెలుసుకొనవచ్చును.
శానిటరీ మేస్త్రీ - 1, స్వీపర్లు - 5, బోరువెల్ ఆపరేటర్లు : 3, మిని ట్రాక్టర్ డ్రైవర్ - 1
షరతులు:
1. సప్లయి చేయబడిన వ్యక్తులకు తాత్కాలిక ప్రాతిపదికన కాంట్రాక్టు 3 సంవత్సరాలు వరకు మాత్రమే అమల్లో ఉండును. 2. సప్లయి చేయబడిన వ్యక్తులకు దుస్తులు, సబ్బులు, వగైరాలు టెండరుదారుడే సప్లయి చేసుకొనవలెను. 3. సప్లయి చేయబడిన వ్యక్తులకు వేతనములు వారు పనిచేసిన రోజులకు మాత్రమే గ్రామపంచాయతీ చెక్కు ద్వారా చెల్లించబడును. 4. టెండరుదారుడు సదరు షరతులు పాటిస్తానని అగ్రిమెంటు వ్రాసి ఇవ్వవలెను.
శ్రీ భీశెట్టి అప్పలరాజు సర్పంచ్, గ్రామపంచాయతి, యర్రవరం
యం.వి.ఆర్.ఆర్.వర్మ, I/c. గ్రామ పంచాయతీ కార్యదర్శి, యర్రవరం

విల్ డీడ్ దస్తావేజులు పడిపోయినది
డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, రావులపాలెం మండలం, రావులపాలెం గ్రామానికి చెందిన కమ్మ వీర వెంకట రావు గారి కుమారుడు బి.వి.వి.సత్యప్రసాద్ అను నేను ది. 20-02-2025 న నా పేరున గల 01/బికె-3/2013 నంబరు గల ఒరిజినల్ విల్ డీడ్ దస్తావేజును అంగర చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు నందు క్రాఫ్ లోన్ రెన్యూవల్ నిమిత్తం అంగర సెంటరులో జిరాక్సు తీయించి బ్యాంకుకు వెళ్లుచున్న సమయంలో మార్గ మధ్యలో ఎక్కడో పడిపోయినది. దొరికినవారు దయచేసి ఈ క్రింది అడ్రసుకు తెలియపరచగలరు.
కమ్మ బి వి వి సత్య ప్రసాద్
రావులపాలెం, ఫోన్ : 98660 28159

పాస్‌పోర్టు పడిపోయినది
ఏసేబు అర్జుల, S/o. మోషే, డోర్ నెంబర్ 6-33, సాయినగర్, అమినాబాద్, యు.కొత్తపల్లి మండలం, కాకినాడ జిల్లా అను నాకు విశాఖపట్నం పాస్‌పోర్టు అథారిటీ వారిచే 2016లో జారీ చేయబడిన పాస్‌పోర్టు నెం. **P3737638** గత నెలలో ఫిబ్రవరి 15, 2025న అమినాబాద్‌లో మా ఇంటి నుండి ఉప్పాడ సెంటర్‌కి జిరాక్స్ షాప్‌కి వెళ్తుండగా మా ఇంటి మెయిన్‌రోడ్డు సమీపంలో నా పాస్‌పోర్టు మెయిన్‌రోడ్డు దగ్గర పడిపోయినది. ఎంత వెతికినను దొరకలేదు. కావున పై నెంబర్ గల పాస్‌పోర్టు ఎవరికైనా దొరికినచో ఈక్రింది నెంబర్‌కి తెలియజేయగలరు.
అర్జుల ఏసేబు
సెల్: 9618876962

In the Court of the 1st Additional Junior Civil Judge, Kovvur
O.S. No. 267/2024
శ్రీమతి సనమండ్ర విజయ, వగైరా -వాదులు
మరియు
శ్రీమతి పసలపూడి రాణి, వగైరా -ప్రతివాదులు
To:
1వ ప్రతివాది/ 1వ రెస్పాండెంట్:
పసలపూడి రాణి, భర్త: రామకృష్ణ, వయస్సు 48, ప్రైవేటు లెక్చరర్, వేళ్ళచింతలగూడెం, గోపాలపురం మండలం, తూర్పుగోదావరి జిల్లా.
పై నెంబరు దావాలో దావా సంగతులు మరియు I.A. No. 684/2024 (టెంపరరీ ఇంజక్షన్ పిటిషన్) సంగతులు తెలియజేయు నిమిత్తం 1వ ప్రతివాది/ 1వ రెస్పాండెంట్‌కు O.S. No. 267/2024 దావా సంగతులు మరియు I.A. No. 684/2024 (టెంపరరీ ఇంజక్షన్ పిటిషన్) నోటీసు సంగతులు తెలియజేయు నిమిత్తం శ్రీ కోర్టు వారి ద్వారాను మరియు రిజిస్టర్ పోస్టు ద్వారాను ఎన్ని పర్యాయమలు దావా సమన్లు మరియు నోటీసులు పంపినప్పటికి సదరు 1వ ప్రతివాది/ 1వ రెస్పాండెంట్ బుద్ధిపూర్వకముగా avoid చేయుచున్న కారణంగా శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు ప్రకారం పేపరు ప్రచురణ ద్వారా O.S. No. 267/2024 దావా సంగతులు మరియు I.A. No. 684/2024 నోటీసు సంగతులు తెలియజేయడమైనది. పై నెంబరు దావాలో మరియు పై పిటిషన్లలో మీకు ఏవైనా అభ్యంతరములు ఉన్న ఎడల **ది. 02-04-2025వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉన్న ఎడల తెలియపర్చుకోవచ్చును. లేని యెడల వారి పరోక్షమున తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.
వాయిదా: 02-04-2025
ఆత్మూరి సత్యనారాయణ
వాది తరపు అడ్వకేటు
కొవ్వూరు, తూ॥గో॥జిల్లా
కొవ్వూరు
ది.17-03-2025
సెల్: 98498 47197